# ప్రజలు నిజంగా అవసరతలో ఉన్నప్పుడు

### మత్తయి 14:13-21; మార్కు 6:33-44
### లూకా 9:11-17; యోహాను 6:2-14,
### పరిశీలన

ప్రభువు చేసిన ఎక్కువ ముఖ్యమైన అద్భుతాల్లో "5000 మందికి ఆహారం పెట్టడం" ఒకటిగా తెలియ వస్తుంది. పునరుత్థానం గాక, సువార్త రచనలన్నిటిలో దాఖలు చేయబడిన అద్భుతం యిది.[1] అద్భుతమైన ఈ సంఘటన యింత ఎక్కువగా ప్రాముఖ్యం పొందడానికి కారణం ఏమిటి? ప్రభువు "సృష్టించిన" కొన్ని అద్భుతాలలో యిది ఒకటై ఉన్నందున కావచ్చు.[2] ఇంతమంది స్వయంగా తిలకించిన ఇలాంటి మరో అద్భుతం లేనందున కావచ్చు. దానికి హేతువేమైనా సరే, క్రీస్తు జనసమూహానికి భోజనం పెట్టిన ఈ సంఘటన ఆది క్రైస్తవులకు ముఖ్యమైనది. ఆది క్రైస్తవుల చిత్రాలలో రొట్టెలు చేపలు సాధారణంగా కనిపిస్తాయి. నేటి క్రైస్తవులకు ఆ సంఘటన ప్రత్యేకమైనదిగా నిలుస్తుంది. బైబిలు కథలలో ప్రియమైన దానిని పేర్కొనమంటే, తప్పకుండా యిది జాబితాలో మొదటిదై ఉంటుంది.

5000 మందికి ఆహారం పెట్టడాన్ని అనేక కోణాల్లోనుండి పరిశీలించవచ్చు.[3] అయితే ప్రభువు ప్రజలకు ఎలా సహాయం చేశారు అనే ఉదాహరణకు నేను దీన్ని ఉపయోగిస్తాను – అలాంటి దానిని మనం ఎలా చేయగలమో చూద్దాం. క్రొత్త నిబంధన క్రీస్తు అనుచరులంగా, ఇతరుల ఆవశ్యకతలను గుర్తించి దయగలిగి, వారికి సహాయం చేయాలన్న విషయాన్నే బోధిస్తుంది.

> కాబట్టి మనకు సమయము దొరికినకొలది అందరియెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరినవారి యెడలను మేలు చేయుదుము (గలతీ. 6:10).
>
> తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోకమాలిన్యము తన కంటకుండ తనను తాను కాపాడుకొనుటయునే (యాకోబు 1:27).
>
> ఈ లోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమికలుగుట చూచియు, అతని యెడల ఎంతమాత్రమును కనికరమును చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును? (1 యోహాను 3:17).

నిజమైన అవసరతలో ఉన్నవారికి ఎలా సహాయం చేయాలి, ఎలా చేయకూడదు

అనే వాటితో పాటు ఈ ఆజ్ఞలను మనం ఎలా నెరవేర్చాలి అనేవాటి మీద ముఖ్యమైన సూత్రాలు 5000 మందికి ఆహారంపెట్టిన అంశంలోంచే తీసికొనవచ్చు.

## ప్రజలకు అవసరతలుంటాయి

న్యాయ సమ్మతమైన కొర్కెలు గలవారిని గూర్చి ఈ కథలో తొలి భాగము ముఖ్యంగా సూచిస్తుంది.[4] అయినంతవరకు తిరిగి చూచి దీన్ని ఆరంభించుదాం.

యేసూ ఆయన శిష్యులూ గలిలయ చుట్టు పయనిస్తున్నారు. ఆ పర్యటన ముగించిన తోడనే, బాప్తిస్మమిచ్చు యోహాను హేరోదు తలతీయించినట్టును – మరియు అపాయకరంగా వీరి పనియందు అతడు ఆసక్తిని కనుపరచుతున్నట్టును వారు గ్రహించారు.[5] గలిలయ సముద్రపు తూర్పు తీరానికి తన పన్నిద్దరు అపొస్తలులు వెళ్లాలని క్రీస్తు కోరుకున్నారు. ఇప్పుడు వారి గమ్యం బేత్సయిదా – జూలియస్ అనే ఎడారి ప్రాంతం. గలిలయ సముద్రానికి[6] ఉత్తర తీరాన ఏడు, ఎనిమిది మైళ్ల అడ్డుగా ఉంటుంది. సముద్రము దాటే వారి ప్రయాణము దాదాపు నిదానంగా సాగించవచ్చు. ఆ ప్రయాణంలో క్రీస్తును –కొందరు శిష్యులు సయితం కొంత విశ్రాంతిని తీసుకొనియుంటారని నేను ఊహించగలను (మత్తయి 8:24 చూడు).

### అప్పుడు అవసరతలో ఉన్న ప్రజలు

ఈ మధ్యకాలంలో, కపెర్నహూమునకు చేరిన జనసమూహము ప్రభువు ఏర్పాట్లను తెలసికొన్నవారై, "పట్టణముల నుండి కాలి నడకను ఆయన వెంటవెళ్లిరి" (మత్తయి 14:13). "సకల పట్టణముల నుండి అక్కడికి కాలినడకను పరుగెత్తి వారి కంటె ముందుగా వచ్చిరి" అని మార్కు అంటున్నాడు (మార్కు 6:33).[7] దీన్ని మనస్సులో చిత్రించుకో: యువకులు తీరాన పరుగిడుతున్నట్టును, వృద్ధులు, బలహీనులు నెమ్మదిగా వస్తున్నారు. తొందరపడి వచ్చేవారిలో తమ రోగులను ప్రభువునొద్దకు తెచ్చేవారున్నారు (మత్తయి 14:13, 14). అందరూ కలిసే ప్రారంభించియుంటారు, కాని కొద్ది సేపటిలోనే సముద్రం ఉత్తర అంచువరకు గొప్ప సమూహం నిలిచియుంది.

ప్రభువు ఉన్న నావ తీరానికి చేరేసరికి, జనసమూహం కొంత అక్కడికి చేరుకునే ఉంది–ఆయన రాక కొరకు వారు ఆత్రుతతో కనిపెడుతున్నారు (మార్కు 6:33; మత్తయి 14:14). జనుల గుంపును చూచినప్పుడు శిష్యులు అసమ్మతిని చూపి ఉంటారు?[8] వారు అలసి ఆకలిగొని యున్నారు (మార్కు 6:31); వారికి క్రీస్తుతో ఒంటరిగా గడపాలి; అయితే యిక్కడ కూడ ఎప్పుడు మూగే జనం పోగయ్యారు. వారు ఎలా ఫీలైయుంటారో నాకు తెలుసు. కొన్నిసార్లు నేను శరీరం, మనస్సు, ఆత్మలో అలసిపోయి ఉంటాను – అయినా నా సహాయాన్ని కోరి ప్రజలు వస్తూనే ఉంటారు. కొంత కనికరంతోనే నేను ఎల్లప్పుడు సహాయపడ ప్రయత్నించాను. అయితే నిరాకరణకు ఫీలింగుకు వ్యతిరేకంగా నేను కొన్ని సార్లు పోరాడవలసివస్తుంది.[9]

ప్రభువు ప్రతిచర్య నాలాంటిది కాదు. "వారు కాపరిలేని గొఱ్ఱెలవలె ఉన్నందున

వారిమీద కనికరపడి" (మార్కు 6:34ఎ; మత్తయి 14:14). వారిని ఆయన చేర్చుకొనినట్టు లూకా రాసాడు (లూకా 9:11ఎ).[10] ఆయన వారిని సహించడం కాదు, ఆయన వారిని ఓర్చుకొనడం కాదు; ఆయన వారిని చేర్చుకొన్నాడు; ఇది నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

"రోగుల యెడల ఆయన చేసిన సూచకక్రియలను చూచి బహు జనులు ఆయనను వెంబడించెను" అని యోహాను అంటున్నాడు (యోహాను 6:2). "స్వస్థత కావలసిన వారిని స్వస్థపరచెను" అని లూకా దాఖలు చేశాడు (లూకా 9:11సి). ప్రసంగించే అవకాశాన్ని ఆయన ఎన్నడూ పోగొట్టుకొననందున, "ఆయన వారికి అనేక సంగతులను బోధించుచుండెను" (మార్కు 6:34బి). దేవుని రాజ్యమును గూర్చి వారితో మాట్లాడు చుండెను (లూకా 9:11బి).

ప్రభువైన యేసు జీవితంలో యిది మరియొక దీర్ఘ దినమైయుంది. ఎప్పుడైనా ఒకసారి ఆయన ఆ పర్వత ప్రాంతాన విరామం తీసికొన్నట్టున్నారు (యోహాను 6:4, 15 చూడు). అయినా, ఎక్కువ భాగం, ఆయన బోధించుటయందును, స్వస్థపరచుట యందును పని కలిగియున్నారు. ఇంతలో, జన సమూహాలు పొరలుతూనే ఉన్నాయి (యోహాను 6:5).[12] "స్త్రీలు పిల్లలు కాక ఆ జనసమూహము అయిదు వేలమంది పురుషులు" (మత్తయి 14:21). స్త్రీలు, పిల్లలు అంచనా మారుతూ ఉంటుంది.[13] పదినుండి పదిహేను వేలమంది జనులు అక్కడ ఉండియుండవచ్చు.

రోజుమొత్తంలో, ప్రభువు జనులను ఆత్మసంబంధంగా పోషించారు. అయితే సాయంకాలమయ్యే సరికి, ఉదర పోషణ సమస్యగా మారింది. మైదానంలో వేలకొలది మంది గుమి కూడియున్నారు – వారి మధ్య క్రీస్తును, ఆయన శిష్యులు కూడా ఉన్నారు – వారందరు దాదాపు ఆ దినమంతా భోజనంలేకుండగనే ఉన్నట్టున్నారు. (పదివేల ఆకలి కడుపులు ఒక్క సమయంలో అలమటిస్తున్నట్టు నీవు ఊహించిగలవా?) కపెర్నహూము నుండి ప్రభువు తటాలున వెళ్లడం, వెంటనే జనసమూహాలు ఆయనను చేర ప్రయత్నించడం ప్రయాణ సిద్ధపాటుకు కావలసిన సమయాన్ని యివ్వలేదు.[14]

జీవితం అద్భుతాలతోను, ఉద్రేకంతోను, బోధతోను నింపబడి ఉన్న దినాన సామాన్యంగా దేహానికి భౌతికమైన ఆహారం అవసరం. అయితే, దేహాలకు సకాలంలో ఆహారం కావలసిన విధంగా దేవుడు వాటిని నిర్మించాడు. మనం "భోజనం" వలన మాత్రమే జీవించం (మత్తయి 4:4), అయినా, ఏదో యొక రొట్టెముక్క[15] అప్పుడప్పుడు కొద్దిగానైనా తీసుకొని కొనసాగాలి.

జనుల అవసరతను ప్రభువు తన శిష్యుల దృష్టికి తెచ్చారు. జనసమూహాలను ఫిలిప్పునకు చూపి "వీరు భుజించుటకు ఎక్కడనుండి రొట్టెలు కొని తెప్పింతుమని ఫిలిప్పునడిగెను" (యోహాను 6:5). తరువాత "మీరే వారికి భోజనము పెట్టుడని" తన అపొస్తలులకు ఆయన తెలిపాడు (మత్తయి 14:16). జనసముహమునకు భౌతికమైన, ఆత్మసంబంధమైన అవసరతలున్నాయి.

### నేడు అవసరతలో ఉన్న ప్రజలు

నేడు ప్రజలకు అవసరతలు, నిజమైన అవసరతలే ఉన్నాయి. వారి అతి ముఖ్యమైన

అవసరతలు ఆత్మసంబంధమైనవి. "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటె అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్యగలడు?" అని ప్రభువు దీనిని నొక్కి పలికాడు. (మత్తయి 16:26). అయినా, ప్రజలకు యితరమైన అవసరతలు కూడా ఉన్నాయి, వాటిని అలక్ష్యం చేయలేము. జనులు ఆకలితో అలమటిస్తున్న స్థలానికి వెళ్లాలని ఒకడు మరొకనితో చెప్పాడు. "నీవు ఏమి చేశావు" అని ఆ రెండవ వాడు మొదటివాని నడిగాడు. "నేను కరపత్రికలు యిచ్చాను" అని అతడు బదులిచ్చాడు. అయితే "ఏమి జరిగింది?" అని రెండవవాడు ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. "వారు వాటిని తిని వేశారు" అని మొదటివాడు విచారముతో చెప్పాడు.

కొన్ని అవసరతలను, సంవత్సరాలుగా మనం గుర్తించాం – ఆహార వస్త్రములు కొరకైన అవసరత. "వస్త్రములు లేక ఆ నాటికి భోజనము లేనివారిని" గూర్చి యాకోబు 2:15 పలుకుతుంది. ఇటీవల నాల్గు అయిదు శతబ్దాల కాలంలోని చర్చ్ బిల్డింగ్స్‌ను నేను ఒక చిత్రంలో చూచాను. అవసరతలో ఉన్నవారికి ఆహార వస్త్రాలు దాచియుంచే కొన్ని గదులు అందులో ప్రతిదానికున్నాయి. నేడు సంఘ కట్టడాలు ధర్మకార్యాలకొరకు అలాగే ఉన్నాయి.

విస్తృతంగా గ్రహించిన మరొక అవసరత విధవరాండ్రను దిక్కుమాలిన వారిని వారి వారి యిబ్బందిలో పరామర్శించుట యాకోబు యిలా వ్రాశాడు: "తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా – దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు ..." (యాకోబు 1:27). తమలోని విధవరాండ్రులను చిన్నచూపు చూడకుండునట్లు స్థానిక సంఘాలకు అనేక కార్యక్రమాలున్నాయి (అపొ. 6:1). ఇండ్లులేని పిల్లలను కొందరు క్రైస్తవులు పెంచుకున్నారు. పిల్లల గృహాలు, పెంచే గృహాలవంటి యితర ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. విధవరాండ్రను, దిక్కుమాలిన వారిని పరామర్శించడాన్ని గూర్చిన విధానంలో ఎల్లవేళ్లలా మనకు ఏకీభావం లేకున్నా, వారిని గూర్చిన అక్కరను అందరు అంగీకరించి తీరవలసిందే.

గుర్తింపబడిన యితర అవసరతలు – అంటే, రోగులకొరకు శ్రద్ధచూపడంవంటివి ఉన్నాయి. ప్రభువు రోగుల పట్ల అక్కర కనుపరచారు యథార్థ హృదయంగల తన శిష్యులను ఈ మాటలతో ఆయన మెచ్చుకున్నారు: "నేను రోగినైయుంటిని నీవు చూడవచ్చితివి" (మత్తయి 25:36ఎ). ఎక్కువ స్థానిక సంఘాలు రోగులకు సహాయం చేస్తూ, అవసరమైన భోజనాన్ని సహా తీసికొని వెళ్లతారు. కొన్ని దేశాల్లోనైతే, బాధని నివారించడానికి క్రైస్తవులు ఆస్పత్రులను సైతం కట్టారు.

నేడు మనం చేస్తున్నట్టు యితరులకు పరిచర్యచేయడం మంచిదే. అయితే అధికమైన అవసరతలు వస్తూ ఉంటాయి. వాటి విషయంలో మనం సున్నితంగా ఉండాలి లేక పాత అవసరతలే క్రొత్త రూపు దాల్చుతాయి.[16] కుటుంబాలు విడాకులతో విడిపోయి ఉంటాయి. పిల్లలను అలక్ష్యం చేస్తారు లేక దుర్వినియోగం చేస్తారు. త్రాగుబోతు జనం, మత్తు పదార్థాల వాడకం అధికంగా ఉంటుంది. లైంగికం చెడుగా విస్తరిస్తుంది. AIDS రోగం విజృంభించి తగ్గుముఖం లేనట్టు కన్పిస్తుంది. స్త్రీ పురుషులు బహు తీవ్రమైన మానసిక సమస్యలకు లోనగుతున్నారు. అనేకులు – యిండ్లులేని "వీధి పిల్లలు" మన

పట్టణాలలో విస్తరించుచున్నారు. జాబితా యింకా పొడిగించుచుపోవచ్చు.

ఈ సమస్యలన్నిటికి పరిష్కారం నా యొద్ద ఉన్నట్టు నేను చెప్పుకొనడం లేదు. ఈ సవాళ్లనన్నిటిని ఎదుర్కొనడానికి స్థానిక సంఘంగా విస్తృతమైన కార్యక్రమాలు కలిగియుండమని కూడా నేను సలహాయివ్వడం లేదు. నేను చేయ ప్రయత్నిస్తున్నదేమంటే అవసరతలు ఉన్నాయని నొక్కి చెప్పుతున్నా – అన్ని రకాలైన అవసరతలు – నిజమైన అవసరతలు ఉన్నాయని నొక్కి చెప్పుతున్నా – అన్నిరకాలైన అవసరతలు, నిజమైన అవసరతలు, న్యాయసమ్మతమైన అవసరతలు – వ్యక్తిగత క్రైస్తవులుగా మనం సహాయం చేయగలవి.

మన ప్రాధాన్యతలు నేరైనవిగా ఉంచుకోవాలని నేను తిరిగి చెప్పుతున్నాను. యేసు క్రీస్తు నందలి రక్షించు విశ్వాసానికి జనులను తెచ్చే మన గమ్యం నుండి మనం తొలిగి పోకూడదు. అదే సమయంలో, మన చుట్టునున్న వారిని ఒత్తిడిపెట్టే అవసరతలను నిర్లక్ష్యపెట్టడమనేది దేవుడు మనకొరకు ఉద్దేశించిన దానిని కొంత లోటు చేస్తున్నామనే అర్థం. “నీవు పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే” ముఖ్యమైనదియు మొదటియునైన ఆజ్ఞ (మత్తయి 22:37, 39). యోహాను యిలా వ్రాశాడు:

> ఈ లోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతని యెడల ఎంత మాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును? (1 యోహాను 3:17).

> తాను … చూచిన తన సహోదరుని ప్రేమింపనివాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు. దేవుని ప్రేమించువాడు తన సహోదరునికూడ ప్రేమింపవలెనను ఆజ్ఞను మన మాయనవలన పొందియున్నాము (1 యోహాను 4:20, 21).

## ఎలాగు కొందరు సహాయంచేయ వెనుకాడతారు

మన కథకు తిరిగి వద్దాం. ముందుగా గుర్తించినట్టే, జనుల యొక్క అవసరతను ప్రభువు ఎరుగుదురు. వారికి సహాయం చేయుడని ఆయన తన శిష్యులనడిగారు. సహాయం కొరకు మనలను అడిగినప్పుడు మనమెలాగో, శిష్యుల యొక్క జవాబు కూడా అలాగే ఉంది.

### “మాకు రాబడులు లేవు”

మొదటిగా ప్రభువు ఫిలిప్పును అడిగినట్టున్నారు:

> కాబట్టి యేసు కన్నులెత్తి బహు జనులు తనయొద్దకు వచ్చుట చూచి – వీరు భుజించుటకు ఎక్కడనుండి రొట్టెలు తెప్పింతుమని ఫిలిప్పునడిగెను గాని యేమి చేయనైయుండెనో తానే యెరిగియుండి అతనిని పరీక్షించుటకు అలాగడిగెను (యోహాను 6:5, 6).

ప్రభువు ఫిలిప్పునే ఎందుకు అడిగారో మనకు తెలియదు.[18] ఫిలిప్పు ఆ ప్రాంతపువాడని తెలిసింది.[19] అక్కడ లభ్యమయ్యే వనరులన్నింటిని అతడు ఎరిగినవాడు. ఫిలిప్పును అడిగిన కారణం ఏమైయున్నా, ఆ అపొస్తలుని ప్రత్యుత్తరం, మనమిచ్చేలాటిదే. "మనకు ఏమి లభ్యమౌతాయో మొదట పరిశీలించి చూద్దాం." త్వరగా, అక్కడ ఉన్న జనసంఖ్యను అతడు అంచనాకట్టాడు.[20] ప్రతిఒక్కనికి కావలసిన భోజనమెంత, అక్కడున్న జనులెందరు వగైరాలను లెక్క చూచి యుంటాడు. అప్పుడు, అప్పటి రొట్టె ఖరీదెంత – అప్పుడు డబ్బు మొత్తం ఎంతౌతుంది లెక్కలు కట్టియుంటాడు. అప్పుడు, ప్రభువుకు "చివరి పరిమితిని" చూపాడు:[21] "అందుకు ఫిలిప్పు – వారిలో ప్రతివాడును కొంచెము కొంచెము పుచ్చుకొనుటకైనను రెండువందల దేనారముల రొట్టెలు చాలవని ఆయనతో చెప్పెను" (యోహాను 6:7; మార్కు 6:37 చూడు). సాధారణమైన ఒక కూలివానికి దేనారము ఒకనాటి కూలి (మత్తయి 20:2). ఒక పనివాడు అర్ధ సంవత్సరం పైగా పని చేస్తేనే గాని రెండు వందల దేనారాలు సంపాదింపలేడు. శిష్యుల డబ్బుసంచుల్లో ఆ డబ్బులోని ఏ కొంత భాగమో ఉండి యుండవచ్చు.

ప్రతి సమస్యకు పరిష్కారం డబ్బేయని మనం కొన్ని సార్లు తలంచుతాం. ఒక అవసరతకు మన తొలి జవాబు – మనకెంతో సొమ్ము ఉందో చూడండి అని తరచుగా ఉంటుంది. అది వ్యక్తిగతమైన సవాలైతే, "మనకంత డబ్బులేదు" అని మనం అంటాం. మన "బడ్జెట్టులో దీనికి ఏమి" కేటాయించ లేదు. సహజంగా మనం తప్పిపోయేది ఎక్కడంటే – బలమైన పనులను మనం ఎదుర్కొనేటప్పుడు, అపరిమితమైన మూలాధారాలు కలిగియున్న దేవునిపై ఆధారపడేదానికి బదులు మనం మన పరిమితియైన వాటి మీద ఆధారపడతాం.

ప్రభువు పనికి సంబంధించినంత మట్టుకు, కొన్ని సార్లు క్రైస్తవులు "విడదీసి చూడ లేని" పరిస్థితిలో పడియుంటారు. ఈ ఏర్పాటు, లేక అది ఎందుకు పనిచేయదో అది చెప్పడమే తమ పరిచర్యయని కొందరు తలంచుతారు. ఈ విషయంలో కొన్నిసార్లు నేను తప్పుచేస్తానని ఒప్పుకుంటున్నాను.

### "ఇది మన సమస్య కాదు"

తరువాత – అపొస్తలులందరు జనుల అవసరతను ఎదుర్కొనేవారయ్యారు. వారి ప్రత్యుత్తరంలో మనలను మనం చూచుకోగలం: "ప్రొద్దుగ్రుంక నారంభించినప్పుడు పండ్రెండుగురు శిష్యులువచ్చి – మనమీ అరణ్యములో ఉన్నాము గనుక చుట్టుపట్లనున్న గ్రామములకును పల్లెలకును వెళ్లి బస చూచుకొని, ఆహారము సంపాందించుకొనునట్లు జనసమూహమును పంపివేయుమని ఆయనతో చెప్పిరి" (లూకా 9:12).

వారు "పరిష్కారము" ఆచరణకు తక్కువైనది. పదివేలమంది ప్రజలు చుట్టు పట్లనున్న పల్లెలకును గ్రామములకును చెదరిపోవుటను గూర్చి ఆలోచించు. జడోసోనియా అనే ఊరిలోనికి కొన్ని వేలమంది ఆకలిగొన్న ప్రజలు ఆహారం కొరకు ప్రవేశించితే సంకటమే అలుముకొంటుంది. అయినా, శిష్యులు ఈలాటి సలహా ఎందుకు యిచ్చియుంటారు? వారే ఆకలిగొని అలసియున్నందున ఈ సమస్య పరిష్కారాన్ని వారు తీసికోగోరినట్టు లేరు.

విషాదకరంగా, కొన్ని సార్లు అవసరతలోనున్నవారు ఎదురుపడితే మనది కూడా ఈలాటి "పరిష్కారమే": "వెళ్లి పొండి. మీ విషయంలో మీరు ఆలోచించుకొనండి. ఇది నా బాధ్యత కాదు." నేను శ్రమపడుటకు యిష్టపడడం లేదు – అనేది మన పరిష్కారమై యుండకూడదు. కలతపరచబడడానికి మనం యిష్టపడం. ఇతరుల సమస్యలను మనం పైన వేసికోము. నేను ఈ విషయంలో "దోషినని" నేను ఒప్పుకోవసియుంటుంది.

### "వారు దీనికి పాత్రులు కారు"

జన సమూహాలకు సహాయం చేయకుండుటకు, అపొస్తలులు యితర కారణాలు యివ్వగలిగేవారే. "మన సహాయము వారు పొందతగరు. ఆత్మసంబంధమైన విషయాలమీద వారికి ఆసక్తి లేదు. వారు కేవలం ఉచిత వైద్య సహాయము, ఉచిత భోజనం కొరకు మాత్రమే వారిక్కడ ఉన్నారు" అని వారు చెప్పగలిగే వారే.[24] ఆలాటి విశ్లేషణ సరియైనదని తరువాత జరిగిన దానిలో నిర్ధారణ అయ్యేదే. జనసమూహము పైకి కనబడేవారే, వారి ప్రాధాన్యతలు తప్పుడువని తరువాత ప్రభువే సూచించారు.[25]

ప్రజలయొక్క తలంపులను ఆలోచనలను ప్రభువు ఎరిగియుండేవాడే (యోహాను 2:25). అయితే వారికి సహాయం చేయకుండడానికి ఆయన కేవలం ఒక సాకుగా దానిని వినియోగించడం లేదు. మనం సోమరితనాన్ని ప్రోత్సహించకూడదు (2 థెస్స. 3:10). కాని ఒకని అవసరత న్యాయసమ్మతమైనప్పుడు, మనం సహాయం చేయ ప్రయత్నించాలి. అది పొందేది ఎవరు అనే దాని నిమిత్తం లేకుండ, మనం ఎవరిమో దాన్నిబట్టి జరుగవలసియుంటుంది.[26]

సహాయపడకుండుటకు తన శిష్యుల సాకులను ప్రభువు అంగీకరించలేదు.[27] దానికి బదులు, "– మీరు వారికి భోజనము పెట్టుడనగా ..." (మార్కు 6:37). ఆయన ఈ మాటలు పలికినప్పుడు ఆయన కన్నులు మెరిసాయా? "ప్రజలకు మేలు చేయడంలో" తన శిష్యులు సాకులు చెప్పడాన్ని ఆయన నేటికిని అంగీకరించరు – అందులో ప్రత్యేకించి "విశ్వాసగృహమునకు చేరిన వారి విషయములో" అసలు ఒప్పుకోరు (గలతీ. 6:10).

## మనం ఎలా సహాయం చేయగలం

కథలో అది ప్రతికూల భాగం. ఇప్పుడు అనుకూల భాగానికి వద్దాం: న్యాయ సమ్మతమైన అక్కరలు ఉన్నప్పుడు ప్రజలకు మనం ఎలా సహాయం చేయగలుగుతాం?

### యేసు యొక్క స్వభావాన్ని కలిగియుండు

అతి ముఖ్యమైన ఆలోచన ఏమంటే – మనము క్రీస్తు స్వభావాన్ని కలిగియుండాలి. జనుల మీద ప్రభువు కనికరపడినట్టు, ఆయన వారిని చేర్చుకున్నట్టు జ్ఞాపకం చేసికో. అపొస్తలులు కొందరి అసహ్యతను చూచియుండవచ్చు, కాని ఆయన వారి అవసరతలను చూచారు.

ఇతరుల అవసరతలపట్ల సున్నిత స్వభావం లేకుండడం ఎక్కువ తప్పిపోయే దానికి దోహదమౌతుంది. నిశ్చయముగా అది నా లోపం. ఇటీవలే, ఎవరి తల్లి చనిపోయిందో, ఆమెను నా భార్య జో కౌగిలించు కొంటుండగా, “నేను ఎరిగిన వారిలో స్త్రీలలో నీవు అతిమనోహరమైనదానవు” అని ఆమె నా భార్యను అంటుంది. తన చుట్టునున్న వారి అవసరతలపట్ల జో బహు సెన్‌సిటివ్‌గా ఉంటుంది. ఆమెకు చాలా ప్రత్యేకమైన వరం ఉంది.

మరల, ఇతరులకు సహాయం చేయడంలో క్రీస్తువంటి స్వభావం కలిగియుండాలనేది అతి ముఖ్యమైన సలహాయైయుంది. అవసరతలో ఉన్నవారిపట్ల క్రీస్తుకున్న స్వభావాన్ని మనం పెంచుకోగలిగినట్టయితే, సహాయం చేయడంలో వెనుకంజవేయడాన్ని యిది తొలిగించుతోంది. అయినా, యింకా కొన్ని సలహాలు సహాయపడవచ్చు. కథను కొనసాగించుదాం.

## నీ కున్న సదుపాయాలను ఉపయోగించు

ఫిలిప్పును, యితర శిష్యులును వారియొద్ద ఏమి లేదో అనేదాని మీద దృష్టిపెట్టారు. అయితే వారికి ఏమి లభ్యమౌతాయో కనుగొనేలా ప్రభువు వారిని ప్రోత్సహించారు. “– మీ యొద్ద ఎన్ని రొట్టెలున్నవి? పోయి చూడుడని వారితో చెప్పెను” (మార్కు 6:38ఎ). శిష్యుల పరిష్కారము “వెళ్లి కొనుక్కొనుట” (మత్తయి 14:15; మార్కు 6:37 చూడు). ప్రభువైతే – “పోయిచూడుడి.” ఏమి ఉన్నదో కనుగొనుడి అన్నారు. ఇది ఆయన పరిష్కారం.

వారు వెళ్లి దాదాపుగా అక్కడున్న ప్రతివారియొద్ద పరిశీలించి ఉంటారు. యేసును అతని శిష్యులును ఎంత తొందరలో ఉన్నారంటే, వారితో కూడా ఏ భోజన పదార్థాలు లేకుండా వచ్చారు.[28] సాధారణంగా జన సమూహానిది కూడా అదే పరిస్థితి. అపొస్తలులు విస్తృతమైన సోదా చేసినట్టున్నారు. (పది పదిహేను వేల మందిని తనిఖీచేయడానికి ఎంత సమయం పడుతుంది?) అయినా, వారు కనుగొనగల భోజనమంతా ఒక బాలునికి సరిపోయేది మాత్రమే “ఇక్కడ ఉన్న ఒక చిన్నవాని యొద్ద అయిదు యవల రొట్టెలు రెండు చిన్న చేపలు ఉన్నవిగాని, యింతమందికి ఇవి ఏమాత్రమని” (యోహాను 6:9) అంద్రెయ తన యజమానునితో అన్నాడు.

“రొట్టెలు” అని నీవు చదివినప్పుడు బేకరిలోని పెద్దరొట్టెలని తలంచకు. అవి చిన్నవి, కేక్స్ లాంటివి, క్రాకర్స్‌కంటె పెద్దవి.[29] చిన్న యవల రొట్టెలు. (యవలు పేదవారి భోజనం)[30] చేపలు కూడా బహు చిన్నవి కావచ్చు. ఆ ప్రాంతంలో అవి విరివిగా దొరికేవి. సారడీన్స్‌ను ఆలోచించు.[31] “అయిదు యవల రొట్టెలు రెండు చిన్న చేపలు.” ఆకలిగొన్న ఒక పిల్లవాడు తినే ఆహారమది. అంద్రెయ మాటలు “– యింత మందికి ఇవి ఏ మాత్రము?” ఆలోచింపదగినవే.

బాలుడు తన భోజనాన్ని యివ్వనిష్టపడినందుకు ఆగి ఆ బాలుని గూర్చి ఒక మాట చెప్పాలనుకుంటున్నాను. ఇతరులది తినాలని కోరుకునే పిల్లలను గూర్చి తమాషాగా ఒకడు యిలా అన్నాడు. “రొట్టెలను విస్తరింపజేసిన దానికంటె గొప్ప అద్భుతము” ఆ బాలుడు తన భోజనాన్ని యివ్వడమే. ఆ బాలుడు యిచ్చిన కానుక నిజంగా గొప్పది.

అతడు యింకను లేత ప్రాయముగలవాడైయున్నా, ప్రభువు కార్యమువలన ఆకట్టుకుని ఆయనయందు నమ్మకమున్నవాడు. ఇది ఆశ్చర్యం కాదా?

వారికి ఎక్కువ లేకపోయినా, వారియొద్ద ఏదో కొంత ఉన్న విషయాన్ని తన శిష్యులు గ్రహించాలని ప్రభువు కోరారు. మనకు ఏముంది ఏమి చేయగలం అని లెక్కించేదానికంటె, మనకు ఏమిలేదు ఏమి చేయలేమని లెక్కించడం మనలో ఎక్కువ మందికి తెలుసు. నీ కున్న తలాంతులు (టెలెంట్స్), సొత్తు, వగైరాలు బహు తక్కువని నీవు ఆందోళన చెందవచ్చు, అయినా, వాటిని దేవునికి సమర్పించు. ఫలితాలతో ఆయన నిన్ను ఆశ్చర్యపరచవచ్చు.

## నీవాటిమీద కాదు ప్రభువు మీద ఆధారపడు

నీకున్న వాటిని దేవుని సేవలో నీవు వాడినప్పుడు, పరలోకమునకు భూమికిని సొంతగాడైన వానితో నీవు జతపనివాడవని గ్రహించాలి (ఆది. 14:22). పైగా, నీ కున్న ఆ కొంచెం నీవు ఆయన పనికి సమర్పించినప్పుడు, ఆ కొంచెముతో ఆయన బహు గొప్ప కార్యాలు చేస్తారు. ప్రభువు చేతిలో ఉన్న ఏ కొంచెమైనా గొప్పదేయని చెప్పబడింది. దీనికి మనం చదువుతున్న వివరంకంటె మరి ఎక్కువైన ఉదాహరణ మరేదీలేదు.

ఈ కథలో నీకు పరిచయముందనుకుంటాను. "యేసు జనులను కూర్చుండ బెట్టుడని చెప్పెను" (యోహాను 6:10).[32] "– పశ్చిక మీద అందరు పంక్తులుగా కూర్చుండ వలెనని" ఆయన ఆజ్ఞాపించారు" (మార్కు 6:39). వారు నూరేసి మంది ఏబదేసిమంది చొప్పున కూర్చుండిరి. ఆ విధంగా కూర్చుండ బెట్టడానికి ప్రభువుకు కొన్ని కారణాలుండవచ్చు. ఆలాటి పనివారికి – వడ్డించే అవకాశం ఉండాలని చేయబడియుండ వచ్చు. అలా కాకుంటే, దాదాపు పదివేలమంది ఆకలిగొన్న ప్రజలు ప్రభువు చుట్టు పోగై చేతులు చాపుతూ ఉంటే, నెట్టుకొంటుంటే ఎలా ఉంటుందో ఊహించగలవా? ఇలాటిది జరుగకుండుటకే ఈ ఏర్పాటు కాబోలు. దానికితోడు, ఎవరును విడువబడకుండేలా చూడడానికిని, జనసమూహాన్ని సరిగా లెక్కించడానికిని – అధికార పూర్వకమైన ఈ అద్భుతం చేయబడింది.

## అది నీకు అర్థమైనా కాకపోయినా, ప్రభువు చెప్పినట్టు జరిగించు

జనాలను యిలా క్రమంగా కూర్చుండబెట్టడంలో, ఆ పన్నిద్దరు అవివేకంగా భావించియుంటారా? అయిదు యవల రొట్టెలు రెండు చిన్నచేపలు మాత్రమే లభ్యమై యుండగా, భోజనానికి కూర్చుండమని చెప్పినప్పుడు, జనులలో ఎవరైనా దిక్కుతోచనట్టు చూచి ఉంటారా? ప్రభు ఏమి ఆజ్ఞాపించారో జనసమూహం అలా చేశారు. అది మెచ్చుకో దగిందే. ఏ ప్రయాసకైనా విజయం రావడానికి తొలి మెట్టు, మనకున్నవాటిని కొలత వేయడం కాదు కాని దేవుని చిత్తాన్ని తీర్మానించి – దాని ప్రకారం జరిగించడమే.

ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉన్నప్పుడు, క్రీస్తు "ఆ అయిదు రొట్టెలను రెండు చేపలను

పట్టుకొని, ఆకాశమువైపు కన్నులెత్తి," సమస్త ఈవులకు మూలమైనవాని వైపు చూస్తూ (యాకోబు 1:17) "ఆశీర్వదించి" వాటికొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించారు (యోహాను 6:11, 23).[33] భోజనానికి ముందు యూదుల ప్రార్థన సింపుల్‌గా ఉంటుంది: "భూమి నుండి ఆహారము రప్పించు దేవా యెహోవా, విశ్వానికి రాజా, నీవు స్తుతి నొందదగిన వాడవు."[34] ఒకవేళ ప్రభువైన యేసు ఈలాటి మాటలు ఉపయోగించారేమో.

తరువాత మనస్సును కలతపరచే భాగం వచ్చింది: "వాటిని ఆశీర్వదించి, జనసమూహమునకు వడ్డించుటకై శిష్యులకిచ్చెను (లూకా 9:16); మరియు ఆ రెండు చేపలను అందరికి పంచిపెట్టెను" (మార్కు 6:41). "కొంచెం ఆగు! ఇంకా ఎక్కువగా చెప్పు! ఇది ఖచ్చితంగా ఎలా కన్పించిందో చెప్పు! ఏమి జరిగిందో వివరాలు యివ్వు!" మరోసారి (మనకు అవసరమైతే), బైబిలు మన కుతూహలాన్ని తృప్తిపరచడానికి వ్రాయబడింది కాదని రుజువు చేయబడింది.

జరిగిన దానికి సంబంధించి, క్రీస్తు చేతుల్లోనే అద్భుతం జరిగినట్టు నేను రూఢిగా నమ్ముతున్నాను. అపొస్తలులలో ప్రతివానికి ఆయన ఒక గంపయిచ్చినట్టు, వారు వడ్డిస్తుండగా ఆ గంపలోనిది పెరుగుతున్నట్టు కొందరు తలంచారు. అయినా, లేఖనం నొక్కిచెప్పేదేమంటే – "ప్రజలకు వడ్డించుటకు రొట్టెలను తన శిష్యులకు యిచ్చు చుండెను" (మార్కు 6:41).[35] అంటే, తమగంపలను నింపుకొనుటకు శిష్యులు ప్రభువు నొద్దకు తిరిగి వస్తూ ఉండాలి.[36] క్రీస్తు వంటివాడు ఆయన శిష్యులు వడ్డించేవారుగా పోల్చబడ్డారు.[37]

నేను దీన్ని ఊహించవలసివస్తే, ఏలీయా దినాల్లో కుండలోని పిండి, బుడ్డిలోని నూనె తరిగిపోని దానితో పోల్చవచ్చు (1 రాజులు 17:14–16). ఆ బాలుడు తన భోజనాన్ని పెట్టుకున్న సంచిలోనికో లేక బుట్టలోనికో ప్రభువు తన చెయ్యిదూర్చి–ఎక్కువైన రొట్టెలను చేపలను లాగుతునే ఉన్నట్టున్నాడు. అసలు ఎలా జరిగిందో వివరాలు తెలిసికొనడం అంతప్రాముఖ్యం కాదు. అయితే నిజంగా అద్భుతం జరిగిందని ఎరిగియుంటే సరిపోతుంది.

మత్తయి, మార్కు, లూకాల ప్రకారం, తృప్తి పొందువరకు ప్రజలు భుజించారు (మత్తయి 14:20ఎ; మార్కు 6:42; లూకా 9:17ఎ). "వారికిష్టమైనంత మట్టుకు వడ్డించెను" అని యోహాను నొక్కి చెప్పాడు. (యోహాను 6:11, 12). మరునాడు అదే భోజనాన్ని కోరి జనులు వచ్చినందున (యోహాను 6:26, 27, 34), ప్రభువు దాని వృద్ధిచేసియుండేవాడా?

ప్రతివారు కడుపార తినిన తరువాత, "ఏమియు నష్టపడకుండ మిగిలిన ముక్కలు పోగుచేయుడని తన శిష్యులతో చెప్పెను" (యోహాను 6:12), "మిగిలిన చేపలును రొట్టె ముక్కలును పండ్రెండు గంపెళ్లు ఎత్తిరి." (మార్కు 6:43).[38] ఉన్నవాటిని వ్యర్థం చేయడానికి ప్రభువు యిష్టపడరని కథలోని ఈ భాగం సూచిస్తుంది – యిది న్యాయ సమ్మతమైన వర్తింపైయుంది. ఈ వివరణలో ప్రాథమిక ఉద్దేశమేమంటే, అద్భుతం బహు విస్తారంగా చేయబడిందని సూచించడం. అల్పమైన సరఫరాలోనుండి పదినుండి పదిహేనువేలమంది పోషింపబడడం మాత్రమేగాక, ఆదిలో, దానికంటె అంతంలో, ఎంతో హెచ్చుగా ఆహారం ఉండి పోయిందని సూచింపబడింది!

చింతాజనకంగా, భౌతికమైన అద్భుతమే జరుగలేదని అనేవారున్నారు. అనేకులు తమ భోజనాన్ని తమ అంగీల క్రింద దాచుకొని, ఆ బాలుడు స్వార్ధరహితంగా యిచ్చేవరకు కనబడనియ్యలేదని ఆ తరువాత వారు దాచుకొన్న దానిని బయటికి తెచ్చుకున్నారని కొందరు అన్నారు.[39] పైపైన ఆలోచించినా, ఈ "వివరణకు" అర్థం లేదు. తమ భోజనాన్ని పంచుకునేలా ప్రభువు చేసిందంతా వారిని అవమానపరచడమే అయితే, ఆయనను రాజుగా చేయాలనే వారి తీవ్రమైన కొర్కెకు అర్థమేలేదు (యోహాను 6:15). అంతకు ముందులేని భోజనాన్ని ఉత్పత్తి చేయనట్లయితే, మరి ఎక్కువైన ఆహారం కావాలని మరు దినాన వారు వెదకవలసిన పనియే లేదు. ఇతర వివరణలు కూడా యివ్వబడ్డాయి.[40] అయితే యేసు "అద్భుతం" చేశాడన్న యోహాను తేటైన ఉపదేశాన్ని అవన్నీ కాదంటాయి (యోహాను 6:14). బైబిలు వర్ణన తేటగానే ఉంది: ఒక బాలుని ఆహారాన్ని తీసికొని వేలమందికి యేసు భోజనం పెట్టారు!

**ఇతరులకు సహాయం చేయక పోవడంతో కుంటి సాకులు చెప్పవద్దు**

మరోసారి, ప్రభువు చేతుల్లో ఉన్న కొంచమే గొప్ప అని నొక్కి చెప్పవచ్చు. మనకు ఏమిలేదో ఏమి చేయలేక పోయామో అనేదాని విషయం ఫిర్యాదు అక్కర లేదు. ఇతరులకు సహాయం చేయడంలో మనకు కలిగియున్నదాన్ని ఉపయోగిస్తాం – మనం చేయగలిగింది వారికి చేద్దాం. దానిని ప్రభువు ఎలా విస్తరింపజేయగలడో వేచి ఫలితాల కొరకు చూద్దాం!

## ముగింపు

జీవితంలో ఏ సవాలునైనా ఎదుర్కొనడానికి – ఈ అనుభవం నుండి తన అపొస్తలులు పాఠాలు నేర్చుకొవాలని ప్రభువు ఉద్దేశించారు (మార్కు 6:52). ఆ సత్యాన్ని వారు గ్రహించడానికి కష్టపడ్డారు. అయితే మనం దాన్ని అంగీకరించవచ్చు. మనం సాకులు చెప్పడం మాని, చేయగలిగింది మనం చేసినట్టయితే, దేవుడు మన ప్రయాసలను ఆశీర్వదిస్తాడు, యితరుల జీవితాలను కూడా ఆశీర్వదిస్తారు.

ఇతరులకు సహాయంచేసే ఈ నా ప్రసంగం అయిదు రొట్టెలు రెండు చేపల మీద దీని పరిథులను నేనెరుగుదును. దీనియంతట యిదే, ఎవరి హృదయాలను పోషించదు. దేవుడు దీనిని దీవించి, దీని ప్రయోజనాని విస్తరింపజేయాలనేది మా ప్రార్థన. అన్నింటికంటె పైగా, ప్రజలకు అవసరతలుంటాయని క్రైస్తవులు గ్రహించాలనేది నా ప్రార్థన – ఆ అవసరతలను మనం తీర్చాలి. మరియు ప్రభువు సహాయముతో మనం ఆ అవసరతలను తీర్చగలం.

---

సూచనలు

[1]ప్రభువు చేసిన అనేక అద్భుతాలలో యోహాను ఏడు మాత్రమే ఎన్నుకున్నాడు. "క్రీస్తు జీవితం భాగం 1లో" "యోహాను రచన" అనే పాఠం చదువు. [2]సృజించిన అద్భుతమంటే – క్రీస్తు సృష్టించినది – నీటిని ద్రాక్షారసముగా చేయడం అనేది దీనికి మరో ఉదాహరణయైయుంది. [3]ముందు పాఠంలో విశ్వాసపు పరీక్ష అనే దృష్టిలో ఆలోచించాం.

[4]సోమరితనాన్ని ప్రోత్సహించేలా మనం సహాయం చేయకూడదని 2 థెస్స. 3లో పౌలు ఉపదేశించాడు. లేఖనానుసారంగా మనం తీర్చగల అవసరతలనే నేను చూచించకోరతాను. [5]క్రీస్తు పరిచర్య పట్ల హేరోది ఆసక్తి గూర్చి "క్రీస్తు జీవితం, భాగం 3లోని" కామెంట్లు చూడు. [6]వారి ప్రయాణం కపెర్నహూము నుండి ఆరంభమయ్యిందనే ఊహతో ఈ ప్రతిపాదనలు చేయబడ్డాయి. 16వ పేజీ దేశపటం చూడు. "విజయంలోని అపాయం" అనే పాఠాన్ని చూడు. [7]ఈ ప్రాంతంలో ప్రత్యేక సమస్యలుండవని ఈ ప్రాంతమును ఎరిగిన వారు చెప్పారు. [8]జనసమూహానికి భోజనం పెట్టమని ప్రభువు అంటుంటే, జనులను పంపివేయుమని ఆయన శిష్యులు అన్నట్టున్నారు (మార్కు 6:36). [9]ఈ ప్రసంగమును సిద్ధపరుస్తున్నప్పుడు, నేను చేస్తున్న పనిని విడిచిపెట్టి తనకు సహాయం చేయవలెనని నాకు ఫోను వచ్చింది. నా మనస్సులో యేసు మాదిరి యింకా క్రొత్తగా ఉంది గనుక నేను ఆమెకు సహాయంచేయ తీర్మాణించాను. [10]"కాపరిలేని గొఱ్ఱెలు," "క్రీస్తు జీవితం, భాగం 3లోని" కామెంట్స్ చూడు.

[11]ఆయన వారిని చేర్చుకొనెను. [12]యూదుల పస్కాపండుగ సమీపించినదని యోహాను వివరించాడు (యోహాను 6:4). జనసమూహం ఎందుకు పెదిగిందో వివరించడానికి యిది ఉపయోగపడుతుంది. అక్కడ పచ్చిక ఉన్నదంటే సంవత్సరంలో ఏ కాలమందు అది జరిగిందో సూచింపబడుతుంది. (6:10). [13]స్త్రీలు పిల్లల సంఖ్యను గూర్చి స్థిరమైన అభిప్రాయం లేదు. [14] లిబరల్ కామెంటేటర్స్‌తో మనకు పనిలేదు. [15]నీవు జీవిస్తున్న ప్రాంతంలోని ప్రజలకు పరిచయమైన దానిని ఉపయోగించు. [16]గలతీ. 6:10 "మేలు చేయుట" అనేది సామాన్యమైన తీరులో; 1 థెస్స. 5:14లో ప్రజల అవసరం ఏమైనాగాని సహాయం చేయాలన్నట్టు సూచిస్తుంది – అన్నవస్త్రములు అనేవి అవసరం. [17]ప్రభువు మన యెదుట సవ్వాళ్లు ఏవైనా పెట్టితే, ముందుగానే ఆయనకు పరిష్కారముంటుంది. అదేమో మనం తెలిసికోవలసి యుంటుంది. [18]ప్రభువు తొలి శిష్యులలో ఫిలిప్పు ఒకడు. "క్రీస్తు జీవితం, భాగం 1" లో ఆరంభించి రివ్యూ చేయి. [19]ఫిలిప్పు బేత్సయిదావాడు (యోహాను 1:44; 12:21). ఈ బేత్సయిదా కపెర్నహూమునకు సమీపంగా ఉంటుంది. 5000 మందికి ఆహారం పెట్టింది ఈ స్థలములోనెమో (లూకా 9:10). [20]ఫిలిప్పు యొక్క అసలైన ఆలోచన ఏమో మనకు నిజంగా తెలియదు

[21]చివరి ఫలితాలు – తేలిన ఫలితార్థం అన్నట్టు. [22]డబ్బు సంచి – ప్రభువు పనికొరకైనది – యూదా వద్ద ఉండేది (యోహాను 12:6; 13:29). [23]ఆ జనసమూహాల్లో ఎక్కువ మంది ఆ ప్రాంతీయులు కారు అన్నట్టు అపొస్తలులు ప్రస్తావించిన బస చూచుకొనడం నుండి గ్రహింపు ఔతుంది. [24]"వారు మా చేతి సహాయం" కొరకు ఉన్నారు అనే వాడుక మా ప్రాంతంలో ఉంది. [25]"పరీక్షా సమయం" అనే పాఠంలోని చర్చను చూడు. [26]"మనం ఎవరివారమో" అనే పదాన్ని వాడవచ్చును. [27]"ఆయన వారిని కూడా వదలిపెట్టలేదు"అని వాడుకలో ఉంది. [28]"పరీక్షా సమయం" అనే పాఠంలోని ఫూట్‌నోట్సును రివ్యూ చేయి. [29]"క్రాకర్స్" అనే పదం "రుచిగల బిస్కట్‌ను" సూచిస్తుంది. [30]ప్రకటన, 3, ట్రూత్ ఫర్ టుడే (ఏప్రిల్ 1999), ప్రకటన 6:6 నోట్సు చూడు.

[31]మా ప్రాంతంలో సారడీన్స్‌ను డబ్బాలో అమ్ముతారు. [32]ఆ స్థలంలో గడ్డివిస్తారంగా ఉందని సాక్షియైన యోహాను అంటున్నాడు. అందుకే ప్రజలు క్రింద కూర్చుండ నిష్టపడ్డారు (మత్తయి 14:19; మార్కు 6:39లను కూడా చూడు). [33]మనం భోజనం కొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించవలసినదిగా క్రీస్తు మాదిరి మనకు చూపుతుంది. "కృతజ్ఞతాస్తుతులు చెల్లించకుండ ఒకడు ఏది అనుభవించినా, అతడు దేవుని దోచుకొనువాడే" అనే సామెత యూదుల్లో ఉందట – William Barclay, *The Gospel of Luke*, The Daily Study Bible Series, rev. ed. [Philadelphia: Westminster Press, 1975], 118. [34] William Barclay, *The Gospel of Mattew*, The Daily Study Bible Series, rev. ed., vol. 2 (Philadelphia: Westminster Press, 1975), 100. [35]గ్రీకులో వాడిన క్రియావాచకం యొక్క క్రియను NASB సరిగా సూచిస్తుంది. [36]అపొస్తలులు ఉపయోగించిన గంపలు ఎక్కడ నుండి వచ్చాయో ఆశ్చర్యంగా ఉండవచ్చు. ప్రయాణానికి సంచులు తీసికొని వెళ్లినట్టు యూదులు అలాటి (గంపలు) బుట్టలు తీసికొని వెళ్లేవారట. అవి అపొస్తలులకు సొంతమో, లేక అరువు తెచ్చుకున్నావో తెలియదు. [37]వస్తువులు తయారు చేసేవానిగా ప్రభువును, సరఫరా చేసేవారుగా అపొస్తలులను ఒకతను వర్ణించాడు. [38]మిగిలిన ఆహారం ఏమయ్యింది? అది అవసరంలేని వివరణ. "మిగిలిన దానిలో ఆ బాలుడు కొంత తన యింటికి తీసికొని వెళ్లియుండవచ్చు. ఎన్ని ముక్కలు ఆ బాలుడు తన యింటికి తీసికొని వెళ్లియుంటాడో? ఆ కథను ఆ బాలుడు తన తల్లికి వివరించియుంటే ఆమె ఎంత ఆశ్చర్యపడియుంటుందో ఊహించు" Warren W. Wiersbe, *The Bible Exposition Commentary*, vol. 1(Wheaton, Ill.: Victor Books, 1989), 51. [39]ఆహారవస్తువులు లేకుండ జనులు ప్రయాణం చేసారనే ఆలోచనను సందేహవాదులు అపహాస్యం చేశారు. బైబిల్లో మాత్రం ప్రజలు అలాగే చేశారు. [40]ప్రతి వారికి ఏదో ఒక ముక్క దొరికియుంటుంది, అదే వారిని తృప్తిపరచిందని కొందరి వాదన ఉంది. అది బైబిలు సందేశానికి వ్యతిరేకంగా ఉంది (యోహాను 6:11, 12).